విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 06, డిసెంబరు 2025

సాధనతోనే.. ఉన్నత శిఖరాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : పాఠశాల స్థాయి నుంచే అవకాశాల్ని అందిపుచ్చుకోవడం నేర్చుకుంటారో వారు విజయాన్ని తప్పకసాధిస్తారని జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా తెలిపారు. పాఠశాలల్లో చదివే పిల్లలు వారివారి తల్లిదండ్రుల శ్రమను గుర్తించి, వారి ఆశయాలకు తగ్గట్టు చదవాలని, నిరంతర సాధనతోనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని జిల్లా కలెక్టరు తెలిపారు. పట్టణం లోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పీటీఎం 3.0 (తల్లిదండ్రుల ఉపాధ్యాయుల) సమావేశానికి జిల్లా కలెక్టరు ముఖ్యఅతిథిగా శుక్రవారం హాజరయ్యారు. పాఠశాలకు చేరుకున్న జిల్లా కలెక్టరుకు ప్రధానోపాధ్యాయులు జీవయ్య, ఎస్ఎంసీ చైర్మన్ జల్సాగౌస్‌లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1962 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 3,30 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. అందులో 1336 ప్రభుత్వ పాఠశాలల్లో 1.49 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలపై మంచి అభిప్రాయం ఉందికాబట్టే దాదాపు 50 శాతం మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారన్నారు. రాయలసీమ ప్రాంతాల్లో అభిరుచికి తగినట్టుగానే విద్యార్థులకు ఏఏ ఆహారం ఎక్కువగా ఇష్టపడతారో అదే మధ్యాహ్న భోజన మెనూలో పొందుపరిచేందుకు కృషి చేశానన్నారు. పాఠశాలలపై, నిర్వాహణపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అన్నీ విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియాలన్న ప్రధాన ఉద్దేశ్యంతోనే మెగా పీటీఎం 3.0 నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీవయ్య, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ జల్సాగౌస్, ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, ప్రభుత్వ వైద్యులు ఇమ్రాన్,స్థలదాత వారసుడు తొమ్మండ్రు మల్లికార్జునరావు,టిడిపి నాయకులు ఎంఎస్ సమీయుద్దీన్, సల్లానాగరాజు, హనీఫ్,జెట్టినాగరాజు, కొలిమి షరీష్ అష్రాఫ్,నారా షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

నాడు, నేడు పనుల్లో కదలిక వచ్చేనా..!

విశాలాంధ్ర - శిరివెళ్ల : నాడు నేడు పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేస్తామని గత వైసీపీ ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసి నిర్మాణాలను ప్రారంభించింది. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలన్న సదుద్దేశంతో చేపట్టిన నాడు నేడు పనులు ఆచరణలో కొన్ని చోట్ల నిర్మాణాలు పూర్తి చేసుకోగా.. మరికొన్ని చోట్ల మాత్రం పూర్తిగా విఫలమైంది. శిథిలావస్థలో ఉన్న స్కూళ్లను పడగొట్టి వాటి స్థానంలో అత్యాధునిక వసతులు కల్పిస్తామని ఊదరగొట్టిన పాలకులు నేడు అర్ధాంతరంగా నిలిచిపోయిన నిర్మాణాల పట్ల దృష్టి కేంద్రీకరించడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సైతం పేర్కొంటున్నారు. నాడు-నేడు పనులు 2021లో ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసిన పనులలో ముఖ్యంగా శిరివెళ్ల మండలం గంగవరం గ్రామంలో ప్రధానంగా పేర్కొనవచ్చు... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పనుల్లో మళ్లీ కదలిక వస్తుందన్న ఆశతో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయులు ఎదురు చూశారు. కానీ ఇంతవరకు నిలిచిన పనుల్లో కదలిక రాలేదని పేర్కొంటున్నారు. పెండింగ్‌లో ఉన్న స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నప్పటికి ప్రభుత్వం నుండి నిధులు విడుదల కావడం లేదని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. నేడు మెగా పేరెంట్స్ డే కార్యక్రమం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పండుగ వాతావరణంలో జరుపుకుంటున్న నేపథ్యంలో అసంపూర్తిగా నిలిచిన నిర్మాణాలు ప్రతిబంధకాలుగా దర్శనమిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వం , నేడు 18 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో అసంపూర్తిగా నిలిచిన నాడు నేడు పనులను పట్టించుకోకపోవడం వల్ల నూతన నిర్మాణాలు కాస్త మొండి గోడలుగా దర్శనమిస్తూ ప్రభుత్వ పాఠశాల లో అనారోగ్యకర వాతావరణం పరిస్థితులు నెలకొన్నాయని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిలిచిన నిర్మాణాలపై దృష్టి కేంద్రీకరించి నాడు నేడు పనులకు నిధులు విడుదల చేసి నిర్మాణాలను పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు సూచిస్తున్నారు.

ఆసుపత్రులను పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర-అవుకు: ప్రభుత్వ ఆసుపత్రులను పరిశుభ్రంగా ఉంచాలి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. అవుకు ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.28 లక్షల విలువగల వైద్య పరికరాలను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. దీనితో ఎక్రే మిషను, సి ఆర్ సిస్టం, ఫ్యాక్స్ సిస్టం, 8కంప్యూటర్లు, వాటర్ డిస్పెన్సరీలు, వంటి పరికరాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా మంత్రి బీసీ మాట్లాడుతూ కార్పొరేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు పని చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులను పర్యటించి ఆసుపత్రుల్లో పొందుతున్న వైద్యం వివరాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ లలిత, ఆసుపత్రి సూపర్డెంట్ అభినయ్, వైద్యులు కళ్యాణ శ్రీనివాస్, జయరాముడు, రవికుమార్, ఇందిరా కళ్యాణి, రాగమని, యమున,యశ్వంత్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

విశాలాంధ్ర - గడివేముల: ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మండలంలోని స్థానిక మోడల్ స్కూల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆత్మీయ సమ్మేళనం 3.0 మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అత్యున్నత స్థాయికి చేరుకోవాలంటే ఇష్టపడి చదివి విద్యార్థులు నిర్దేశించుకున్న గోల్ రీచ్ అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శైలజ, సింగల్ విండో అధ్యక్షుడు దేశం సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసి సీతారాం రెడ్డి, సుభద్రమ్మ, వంగాల భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, ఎంఈఓ సుబ్బరామిరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నేడు రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న పేర్కొన్నారు. నంద్యాల సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి కె.భాస్కర్, జిల్లా రైతు సంఘం సమితి సభ్యులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ నిశాంత్ భవనంలో జరగబోయే సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కే.జగన్నాథ, జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులు ఎన్. రంగనాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.

ప్రతి ఇళ్ళు గ్రంధాలయాలు కావాలి

విశాలాంధ్ర -డోన్ : ప్రతి ఇళ్ళు పుస్తకాలు చదివి.. గ్రంథాలయాలుగా మారాలని ఇపిక్ సిస్టమ్స్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం అబయ్ గార్గ్, విజయ్ కుమార్ అన్నారు. డోన్ మండల పరిధిలోని బి.రామదుర్గం గ్రామంలో గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, గ్రామానికి చెందిన ఆశిష్ ఇన్రాకాన్ ప్రాజెక్ట్ కంపెనీ యజమాని ఏ.రామాంజనేయులు, అంతకలిసి గ్రామ నడిబొడ్డున గ్రంథాలయం నిర్మించాలని సంకల్పించారు.అయితే స్థలం అదే గ్రామానికి చెందిన వడ్డురి గిడ్డా రెడ్డి, భాస్కర్ రెడ్డి, సూర్య నారాయణ రెడ్డిలు స్థలంను గ్రంథాలయంకు ఉచితంగా అందజేశారు. నిర్మాణానికి లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అయితే ఇంజనీర్ రామాంజనేయులు చొరవ తీసుకుని ఇపిక్ సిస్టమ్స్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం, హెూప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారు గ్రంథాలయంకు అయ్యే ఖర్చు అందజేయడంతో నిర్మాణం పూర్తయ్యింది. దీంతో శుక్రవారం గ్రంథాలయంను ప్రారంభించారు. ముందుగా గ్రామ ముఖ ద్వారం నుండి ముఖ్య అతిథులు అబాయ్, వినయ్ కుమార్, హిమజలకు మేళాలు, బాణాసంచా, పూలు సళ్ళుతు ఘన స్వాగతం పలికారు. రాజశేఖర్, శ్రీనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి అతిథులు మాట్లాడుతూ అమ్మ చదివితే ఇళ్ళు బాగుపడుతుందని.... విద్యార్థులు చదివితే వారి భవిష్యత్తు తో పాటు గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. మాజీ సర్పంచ్ కె.రామాంజనేయులు మాట్లాడుతూ ఒకప్పుడు ఈ గ్రామంలో గొడవలుండేవని... వాటిని రూపమాపడానికి ఎంతగానో కృషి చేశానన్నారు. ఫ్యాక్షన్ వల్ల గ్రామానికి ఒరిగిందేమి లేదని అభివృద్ధి కావాలంటే చదువే ఆయుధం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థల దాతలు గిడ్డా రెడ్డి, భాస్కర్ రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, వలసల రామకృష్ణ,ఆర్టీసీ యూనియన్ లీడర్లు వెంకటేశ్వర రెడ్డి, మెగవరుడు, సర్పంచ్ నాగన్న, ప్రధానోపాధ్యాయులు ఇంతియాజ్, ఉప సర్పంచ్ సుంకన్న,మాజీ ఎంపీటీసీ జయ రాముడు, గ్రామస్తులు పెద్ద పక్కీరప్ప, అంగన్వాడీ వర్కర్లు,ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సహకారంతోనే బంగారు భవిష్యత్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థుల బంగారు భవిష్యత్ అని మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం చాపిరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (పేటీఎం)లో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే, పాఠశాల, ఇంటి వద్ద పర్యవేక్షణ అత్యవసరమన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ పాఠశాల ఆవరణలోనే విద్యార్థులతో కలిసి కూర్చుని, ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం రుచిని, నాణ్యతను పరిశీలిస్తూ వారితో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, ఉర్దూ డిఐ అస్మద్దీన్, ఎంపీడీవో సుగుణశ్రీ, మండల టీడీపీ కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి , నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ , భూపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , బాలముని, ఎస్ఎంసి చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాధికారులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: విద్యారంగా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తున్నదని టీడీపీ బనగానపల్లె నియోజవర్గ కో కన్వీనర్ విఆర్ లక్ష్మిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కనకాద్రి పల్లి గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల యందు హెచ్ఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పిటిఎం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత విద్యా శిఖరాలను అధిరోహించాలన్నారు. సమాజంలో మార్పు రావాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శివ శంకర్, ఎంపీటీసీ పెద్దన్న, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చదువుతో బంగారు భవిష్యత్

విశాలాంధ్ర - బనగానపల్లె: ఉన్నత చదువులు చదవడం ద్వారా బంగారు భవిష్యత్తు లభిస్తుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. మంగళ వారం పట్టణంలోని పేటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు బీసీ రాజారెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉపాధ్యాయుల బృందం బీసీ రాజా రెడ్డిని శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు బీజేపీ మండల కార్యదర్శి యాదగిరి, వార్డెన్ శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఈనెల 13వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి దివ్య కోరారు. శుక్రవారం కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందతరేగా ఆమె మాట్లాడుతూ బార్ అసోసియేషన్ న్యాయవాదులు జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని సివిల్ కేసులలో కక్షిదారులకు అవగాహన కల్పించి అప్పీలు లేని అంతిమ తీర్పును పొందవచ్చునని ఆమె తెలియజేశారు. ప్రామిసరీ నోట్లు, ఎల్ఐ యాక్టు కేసులు, ఈపి కేసులు, రాజీ అయ్యే ఇతర సివిల్ మరియు క్రిమినల్ తగాదాలలో లోక్ అదాలత్‌లో రాజీ పడవచ్చన్నారు. ఇందుకు న్యాయవాదులందరూ సహకరించాలని కోరారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.శరభయ్య, ఏజీపీ మహేశ్వరుడు, ఏపీపీ సుస్మిత, సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కనకాద్రి పల్లి గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల యందు క్రింద పడి 9వతరగతి విద్యార్థి శివ తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల మేరకు గ్రామానికి చెందిన మల్లయ్య కుమారుడు శివ పాఠశాల నందు ఉదయం ఇంటర్వెల్ సమయంలో తోటి విద్యార్థి ఉపాధ్యాయులు చూస్తుండగానే తోసేయడంతో కింద పడ్డాడన్నారు. కిందపడి గాయపడడంతో శుక్రవారం తల్లిదండ్రులు శివను తాడపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శివ కుడిచేయి రెండు చోట్ల విరగడంతో వైద్యులు సర్జరీ చేసి చికిత్స అందించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తహసీల్దార్ రత్న రాధిక అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, కస్తూర్బా బాలికల పాఠశాల, ఉర్దూ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 - 26 విద్యా సంవత్సరానికి మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0ను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో నాగేంద్ర, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఎంఈఓ మేరీ మార్గరెట్, ఎంఈఓ 2అయూబ్ అహమ్మద్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

నేల ఆరోగ్య పరిరక్షణ బాధ్యతగా తీసుకోవాలి

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్ : కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె నందు ప్రపంచ మృత్తికా దినోత్సవం, ఆరోగ్యమైన నగరాలకొరకు ఆరోగ్యమైన నేలలు అనే ఇతివృత్తంతో డా.జి ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రసాయన వ్యవసాయం వల్ల భూమిలో సూక్ష్మ జీవుల శాతం పడిపోయిందని భవిష్యత్తులో నేలలు పూర్తిగా నిస్సారం అవుతాయని రైతులు మేల్కొని భూసారా ఆధారిత ఎరువుల యాజమాన్యం చేపట్టాలని సూచించారు. ముఖ్యఅతిధిగా శ్రీనివాసులు, డీ పి యం, ప్రకృతి వ్యవసాయం, నంద్యాల జిల్లా, పాల్గొని పంటమార్పిడి చేస్తూ నేలను 365 రోజులు వివిధ పంటలతో కప్పివుంచాలని దీనివల్ల నేలలో సూక్ష్మజీవుల శాతం పెంచగలమణి సూచించారు. ఈ కార్యక్రమంలో భూసారా శాస్త్రవేత్త రమణయ్య, సొసైటీ అడ్మినిస్ట్రేషన్ అధికారి సురేష్ కుమార్, కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దాలి : కలెక్టర్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణం లోని బాల సదనంను (చిల్డ్రన్ హెూమ్)ను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా సందర్శించి అక్కడ ఉన్న చంటి పిల్లలతో ప్రేమగా, ఆత్మీయతతో ముచ్చటించి వారి శుభాకాంక్షలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడి పిల్లల సంక్షేమంపై వివరాలు తెలుసుకుని అందిస్తున్న సదుపాయాలు, నివాసం, విద్య, పోషక ఆహారంపై అధికారులు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితులు వారు పొందుతున్న సంరక్షణ, శుభ్రత పరిస్థితులను పరిశీలిస్తూ మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలను కలెక్టర్ తిలకించారు. బాధ్యతతో చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అమృత్ పథకం క్రింద ఆరానే చిల్డ్రన్ హెూమ్ చంటి పిల్లలకు ఎన్టీఆర్ వైద్య సేవ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి లీలావతి, సంబంధిత అధికారులు ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణంలోని సలీం నగర్ నుండి శ్యాంనగర్ వెళ్లే మార్గంలో రోడ్డు నిర్మాణ పనులను టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ పరిశీలించారు. సలీంనగర్ బ్రిడ్జ్ నుండి హనీఫ్ నగర్ ప్రాంతానికి కనెక్ట్ చేసే మార్గంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.32 లక్షలతో పనులు ప్రారంభించడం జరిగిందనీ, ఈ మార్గం ద్వార రోజు వేలాది మంది ప్రజలు ప్రయాణిస్తారనీ, మట్టిరోడ్డు గుంతలమయం కావడంతో ప్రజలు చాల ఇబ్బందులకు గురయ్యేవారని ఇప్పుడు ఈ సమస్యలు తీరుతాయని ఫిరోజ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి, మాజీ కౌన్సిలర్లు కొండారెడ్డి, కృపాకర్, వార్డు నాయకులు భాస్కర్, హరూన్ బేగ్,బాలకృష్ణ, ఖాజా, నూర్ బేగ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాలి : డీఈవో

విశాలాంధ్ర - సంజామల :విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదని డీఈవో జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ హై స్కూల్ నొస్సంలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో నిర్వహించారు. డిఈవో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదని తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు మొదటి గురువు ఉపాధ్యాయులని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. రాబోవు పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలంటే తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించి వారు బాగా చదువుకునేలా చూడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రులు, గురువుల చేతుల్లోనే

విశాలాంధ్ర - సంజామల: సంజామలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యాశాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయులు పి.నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంజామల ఎంపీపీ పి.రమాదేవి హాజరై తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి సూచనలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పి.నాగరాజు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు తరచూ తల్లిదండ్రుల హాజరవుతూ తమ పిల్లల యొక్క విద్య గురించి అడిగి తెలుసుకుని వారు మరింత బాగా చదివేందుకు దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం ముఖమల్ల జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థి ఎం.మధురిమకు రూ.5వేల ప్రోత్సాహక బహుమతిని ఎంపీపీ పి.రమాదేవి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు ,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

ఫలితాల మెరుగుకు ఇలాంటి సమావేశాలు ఉపయోగం

విశాలాంధ్ర - వెలుగోడు: విద్యార్థుల్లో మరింత నైపుణ్యం రావడానికి, పాఠశాలల ఫలితాలు మెరుగు పర్చుకోవడానికి తల్లిదండ్రులు టీచర్ల సమావేశాలు ఉపయోగ పడతాయని ఎంపీడీవో మధుసూదనరెడ్డి, మండల విద్యా శాఖధికారి బ్రహ్మం నాయక్ పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం తల్లిదండ్రులు, టీచర్ల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహిచారు. పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న కస్తూరి బా బాలికల పాఠశాలలో సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నితనం రాజు జీపీడీఓ, ఎంపీడీఓ మధుసూదనరెడ్డి, కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపాల్ స్టాఫ్ పీటీమ్ 3.0 మీటింగ్ కు హాజరు అయ్యారు. వెలుగోడులోని సిపి నగర్ ఉర్దూ స్కూల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ ప్రోగ్రాంలో ఎంఈఓ, బ్రహ్మం నాయక్, డాక్టర్ బి జాకీర్ హుస్సేన్,జనసేన మండల అధ్యక్షులు షాలు బాషా, ఇంతియాజ్ ,మరియు ఉర్దూ స్కూలు హెచ్ఎం, రాజేష్ పాల్గొన్నారు. పాఠశాలలో పలు సౌకర్యాలు కల్పించిన డా.జాకీర్‌ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : విద్యార్థుల పట్ల గురువులే కాకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎం.షరీఫ్ అన్నారు. మండలంలోని మాయలూరు ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు పేరెంట్స్ టీచర్స్ మీటింగు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల గురువులకే కాకుండా తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఉంటుందని పిల్లలు చదువుకునే టైంలో చదువుకొని వాళ్ళని కుటుంబ సభ్యులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సి.హుస్సేన్ వలి దాతలు మహేశ్వర్ రెడ్డి ,శంకర్రావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

విశాలాంధ్ర - వెలుగోడు: ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని వెలుగోడు ఎస్.ఐ సురేష్ పేర్కొన్నారు. రహదారి భద్రత,ప్రమాదాల నివారణ కోసం వేల్పనూరు - వెలుగోడు రహదారి మలుపులలో జేసీబీ ద్వారా పిచ్చి మొక్కలను శుక్రవారం ఎస్ఐ తొలిగించారు. వాహనం దారులు అతి వేగంగా ప్రయాణం చేయకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు.

సమాజ మార్పుకు విద్య కీలకం

విశాలాంధ్ర - కొత్తపల్లి: సమాజ మార్పుకు విద్య కీలకమని ప్రతి విద్యార్థి విద్యలో రాణించి సమాజ మార్పుకు తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ముసలమడుగు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో నెలకొన్న పలు సమస్యల గురించి వివరించారు. టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడు మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే గిత్త జయ సూర్య దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సమావేశాలకు మండల స్పెషల్ ఆఫీసర్ చింతామణి ఎంపీడీవో మేరీ తహసిల్దార్ ఉమారాణి మండల విద్యాశాఖ అధికారులు నాగరాజు ఇనాయ తుల్లా ఎంపీపీ కుసుమలత సోమల సుధాకర్ రెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగేశ్వరమ్మ మండలంలోని పాఠశాలల చైర్మన్లు ఉపాధ్యాయ బృందం అంగన్వాడీ సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులు ఉన్నారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం 3.0

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల నందు తల్లిదండ్రులు, టీచర్ల మెగా పేరెం ట్స్ - మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నాగేంద్రుడు, ఎంఈవో మేరీ మార్గరెట్ పాల్గొని విద్యార్థులకు వారి అమూల్య సందేశాన్ని ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవానంద్, పాఠశాల సిబ్బంది, చైర్మన్ శివకుమార్, వైస్ చైర్మన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి

విశాలాంధ్ర - మిడుతూరు : ప్రతి విద్యార్థికి విద్యతోపాటు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మిడుతూరులోని ఆదర్శ పాఠశాల, కస్తూర్బా బాలికల విద్యాలయంలో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వము కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దశరథ రామయ్య, తహసిల్దార్ శ్రీనివాసులు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, కేజీబీవీ ఇన్చార్జి ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 06, డిసెంబరు 2025

ఈ నెల 10న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నందవరం: ఈ నెల 10న రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ అన్నారు. శుక్రవారం నందవరంలో ఆయన మాట్లాడుతున్న పంపన్న గౌడ్ 2025 ఖరీఫ్ సీజన్లో ముందుగానే వర్షాలు రావడం వలన రైతులు అనేక రకాలు పంటలు వేసుకోవడం జరిగిందని, అందులో ప్రత్తి పంట జిల్లాలో ఎక్కువగా సాగు చేశారన్నారు. రైతులు వేసుకున్న పంటలన్నీ అధిక వర్షాల వల్ల నష్టపోవడం జరిగిందని, పంట చేతికొచ్చిన సమయానికి మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేక నష్టపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదుకోవలసిన కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. కావున రైతుల నుండి ప్రత్తి పంటను ప్రభుత్వం సిసిఐ ద్వారా నేరుగా క్వింటానికి రూ. 12 వేల ప్రకారం కొనుగోలు చేయాలని, తేమ శాతం15 శాతానికి పెంచాలని, ప్రతి రైతు నుండి 11 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని కోరుతున్నామన్నారు. అధిక వర్షాల వల్ల రైతులు వేసుకున్న పంటలన్నీ నష్టపోయారనీ, ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేల వరకు నష్టపరహారం ఇవ్వాలని, ఉచిత పంటల భీమా అమలు చేయాలని, పలు డిమాండ్లతో జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 10న నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ముఖ్య ఆహ్వానితులుగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ఆస్పరిలో ఉంటారని, ఈ కార్యక్రమాన్ని రైతులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతప్ప, సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, హనుమంతు, ఈరన్న, దేవరాజు, హుస్సేని తదితరులు పాల్గొన్నారు.

నానాటికి అంతరించిపోతున్న వృక్ష సంపద

- అక్రమంగా తరలిపోతున్న విలువైన కలప
- మామూళ్లతో సరిపెట్టుకుంటున్న అధికారులు

విశాలాంధ్ర - ఆలూరు: రాష్ట్ర ప్రభుత్వం ఇంటికో మొక్క నాటాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వగా, కొందరు అక్రమార్కులు మాత్రం పూర్వకాలం నాటి పెద్దలు నాటిన వృక్ష సంపదను విచక్షణారహితంగా నరికివేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా శతాబ్దాలుగా ప్రజలకు చల్లని నీడనిచ్చిన చెట్లు వరుసగా నరికి నిలువ లేకుండా చేస్తున్నారు. మండలంలోని దేవరగట్టు కొత్తపేట, నేరనికి, నేరనికి తాండ, విరుపాపురం, సులవాయి పరిసర గ్రామాల్లో అటవీ ప్రాంతాల్లో ఉన్న పెద్ద పెద్ద వ ృక్షాలను నరికి ట్రాక్టర్లు, లారీలలో అక్రమంగా తరలిస్తున్న ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. నరకిన వ ృక్షాలను వంట చెరుకుగా మార్చి పట్టణాలకు తరలించి లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తు న్నారు. వాల్టా చట్టప్రకారం రైతులు, ప్రజలు చెట్టు నరకాలంటే ఫారెస్ట్, రెవిన్యూ, రోడ్డు రవాణా శాఖల నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ కొందరు స్వార్థపరులు అధికారులకు మామూళ్లు ఇచ్చి ఎక్కడ పడితే అక్కడ పెద్ద పెద్ద చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంతో పచ్చని వృక్ష సంపద క్షీణిస్తోంది. ఇలా కొనసాగితే రాబోయే సంవత్సరాల్లో శతాబ్దాల వయస్సు ఉన్న వృక్షాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ అక్రమ నరకివేతపై ఉన్నతాధి కారులు వెంటనే స్పందించి వ ృక్ష సంపదను రక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అనుమతిలేని సరుకు సీజ్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ట్యాంక్ బండ్ రోడ్‌లో ఉన్న శివ కిరణ్ ట్రేడర్స్, వారు గంజెల్ల రోడ్ నందు క్రాంతి ఆగ్రో ట్రేడర్ నందు అనధికారికంగా విత్తనాలు నిలువ ఉంచి వ్యాపారం చేస్తున్నారు ఇందులో విత్తన దుకాణము తనకిలో భాగంగా మూడు రకాల కంపెనీలైన పెన్నా సీడు, కోర్ సీడు, వరి విత్తనాలను అనధికారికంగా నిలువ ఉంచి వ్యాపారం చేస్తున్నారు ఇందులో బాగంగా కేసు నమోదు చేసి, విత్తనాలను జప్తు చేసి జిల్లా తగు చర్యలు నిమిత్తం జాయింట్ కలెక్టర్ వారి కోర్టుకు సమర్పించారు. మొత్తం దీని విలువ రూ 22,22,500 సహాయ వ్యవసాయ సంచా లకులు ఎమ్మిగనూరు మహమ్మద్ ఖాద్రి, మండల వ్యవసాయ అధికారి, ఎమ్మిగనూరు, ఎం.శివ శంకర్, వ్యవసాయ విస్తరణ అధికారి నరసింహులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.కృష్ణయ్య, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అసోసియేషన్ ప్రాజెక్టు కార్యదర్శి కాంతమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ నాయకులు అంగన్వాడీలతో కలిసి సీడీపీవోకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు పని ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నా కార్యక్రమానికి అంగన్వాడీలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి రంగన్న, అంగన్వాడీలు ఈరమ్మ తిరుపతమ్మ, శారద, స్వర్ణలత, ఉమా మహేశ్వరి, సుగుణమ్మ, సరస్వతి, సరోజ, ప్రమీళ, ఏఐటీయూసీ నాయకులు రాజప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరిగినప్పుడు జాగ్రత్తలు అవసరం

విశాలాంధ్ర - కల్లూరు : అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్ట నివారణలను తగ్గించుకోవచ్చని ఫైర్ సిబ్బంది రంగస్వామి, లక్ష్మన్నలు అన్నారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం వెంకన్న బావిలో వాలంటీర్స్ అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించాలంటే అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు జరగకుండా ఉంటాయన్నారు. సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈఎం హరీష్ బాబు ఆధ్వర్యంలో వెంకన్న బావి గ్రామంలో ఉదయం పుల్లారెడ్డి డెంటల్ కళాశాల డైరెక్టర్ మురళీధర్ రెడ్డి, ప్రొఫెసర్ మంజునాథ్ రెడ్డి డెంటల్ హెల్త్ గురించి అవగాహన కల్పించారు.

నైతిక విలువలు పెంపొందించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పత్తికొండ: విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించాలని ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు, ఆర్డీవో భరత్ నాయక్‌లు సూచించారు. శుక్రవారం ఏపీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యా బోధనతో పాటు విద్యార్థులకు నైతిక విలువలను పెంపొందించా లన్నారు. పత్తికొండ పట్టణంతోపాటు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి దండ్రులతో ఆత్మీయ సమావేశాలు ఘనంగా నిర్వహించారు.

రబీ పంటకు సాగునీరు విడుదల

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలోని చెరువు కింద ఉన్న ఆయకట్టు భూములకు రాయల చెరువు నుంచి రబీ పంటకు శుక్రవారం సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ, టిడిపి నాయకులు వీరేష్ గౌడ్‌లు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయల చెరువు కింద సుమారుగా 1050 ఎకరాల ఆయకట్టు భూమి ఉందన్నారు. ఆయకట్టు రైతుల కోరిక మేరకు రబీ పంటకు సాగునీరు విడుదల చేయడం జరిగిందని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గ్రామ ఉప సర్పంచ్ చంద్రశేఖర్, నాయకులు చాకలి చంద్ర, మాల రవి, వర్క్ ఇన్స్పెక్టర్ ఖాజా, లస్కర్లు గులాం తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు వేగవంతం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలోని గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు పనులు వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన కుదింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరిగిపోతోందని, వీలైనంత వేగంగా ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే రహదారుల విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. గాయత్రీ ఎస్టేట్ కూడలి వద్ద కూడలి వెడల్పు ఉండటం కారణంగా వాహనదారుల ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకుని కూడలిని కుదింపు చేస్తున్నామన్నారు. రాజ్ విహార్ వైపు 15 అడుగులు, సి.క్యాంపు వెళ్ళే వైపు 9 అడుగులు తొలగిస్తున్నామని, రూ.28 లక్షలతో చేపడుతున్న ఈ పనులు మూడు వారాల్లో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

క్రిస్టమస్ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు గ్రామంలో క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని టీడీపీ యువనేత బాపురం ఇంద్రసేనా రెడ్డి, క్రికెట్ సీనియర్ మాజీ క్రీడాకారుల సహకారంతో క్రిస్టమస్ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు గుమ్మల అంథోని, ఆనందరాజు శుక్రవారం తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 13న డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమవుతుందన్నారు. టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన ప్రథమ జట్టుకు టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ముఖ్య అనుచరులు టీడీపీ యువ నాయకులు బాపురం ఇంద్రసేనా రెడ్డి రూ. 30,116, ద్వితీయ జట్టుకు ఎస్సీ కాలనీలోని క్రికెట్ సీనియర్ మాజీ క్రీడాకారులు రూ. 20,116 నగదును ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రికెట్ జట్లు ఈ నెల 13 లోగా రూ. 900 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ. 1516, మ్యాన్ ఆఫ్ ది సీరీస్ రూ.2016 అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7601044579, 9848334561 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

మాజీ సీఎం జగన్ దిష్టిబొమ్మ దహనం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ఐఎఎస్, ఐపీఎస్ అధికారులను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇష్టాను సారంగా మాట్లాడటం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర నాయకులు వై.నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. శుక్రవారం విశ్వేశ్వరయ్య సర్కిల్‌లో జగన్ దిష్టి బొమ్మను టీడీపీ శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులు, ఐఎఎస్, ఐపీఎస్ అధికారులను నోటికి వచ్చినట్లు మాట్లాడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అక్రమాల్లో నిందితులుగా ఉన్న తమ పార్టీ నేతలను వెనకేసుకు రావడం సిగ్గుచేటన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్, యువ నేత నారా లోకేష్‌లను నోటికి వచ్చినట్లు మాట్లాడటంను తప్పుపట్టారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన నేరాలను చిన్నవిగా చూపించడం అవి పెద్దతప్పులు కాదంటు చెప్పడం దారుణమన్నారు. జగన్ మోహన్ రెడ్డికి 2024లో ప్రజలు బుద్ధిచెప్పినా సిగ్గురాలేదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి తోడ్పడండి

విశాలాంధ్ర - మంత్రాలయం: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక మంత్రాలయం జడ్పీ పాఠశాలకు తల్లిదండ్రుల సభకు హాజరైన ఎమ్మెల్యే బాలనాగి రెడ్డికి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి టి.థామస్ వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల యందు దాదాపు 1200 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, అంతమంది విద్యని అభ్యసించడం వల్ల దాదాపు 700 మంది విద్యార్థినులకు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

విశాలాంధ్ర - నందవరం: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి నప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తహసిల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో సందీప్‌లు అన్నారు. శుక్రవారం కస్తూర్బా విద్యాల యంలో ప్రిన్సిపాల్ ఆర్.శైలజ అధ్యక్షతన మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు మొదటి ప్రాధాన్యత విద్యకు, రెండోవ ప్రాధాన్యత తమ పనులకు కేటాయించి నట్లు ఐతే విద్యార్థులు విద్యను చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్య పథకాలు ఎఫ్ఎల్ఎన్, విద్యాశక్తి, విజయపథం, పాల్ ల్యాబ్ గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కోదండ రామిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అరికెర గురుకుల పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన

విశాలాంధ్ర -ఆలూరు: మండలంలోని అరికెర అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం 3.0 సందర్భంగా విద్యార్థులు తమ ఎదుట విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం అరికెర అంబేద్కర్ గురుకులంలో స్పెషల్ అధికారి పీఆర్‌డీఈ స్పెషల్ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, తల్లిదండ్రులుకు పేరు తీసుకురావాలన్నారు. సైన్సు, ఆర్ట్ రంగాల్లో రాణించిన విద్యార్థులు తమ విజ్ఞాన ప్రదర్శన పేరెంట్స్ ముందు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ మనోరాజ్, ఉపాధ్యాయులు నరసింహులు, బాలచంద్ర, మురళీ, అచ్చయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

సీసీఐ అధికారుల నిర్వాకం.. రైతులకు శాపం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: సీసీఐ అధికారులు నిర్వాకంతో రైతులకు శాపంగా మారిందని రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాసాపురం గోపాల్ అన్నారు. శుక్రవారం జయంతి మిల్లలో రైతులు పత్తిని సీసీఐకి విక్రయానికి తీసుకురావడంతో నాణ్యతలేదని వెనక్కి అధికారుల వ్యవహార శైలి సరైంది కాదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతు కష్టాన్ని గుర్తుచేసుకొని వచ్చిన పత్తి ప్రతి దిగుబడిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పత్తి సాగు చేస్తే దిగుబడి వచ్చిందా, దొంగలించి విక్రయానికి తీసుకొచ్చారా పాలకులకు అధికారులకు తెలియదా అంటూ సూటిగా ప్రశ్నించారు. అరగంట పాటు సీసీ అధికారులతో రైతులతో కలిసి రైతు సంఘం నాయకులు ఆందోళన నిర్వహించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

కార్మికుల ఐక్యతతోనే హక్కుల సాధన

విశాలాంధ్ర-గూడూరు: కార్మికుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప అన్నారు. శుక్రవారం గూడూరు నగర పంచాయతీలో నిర్వహించిన ఏఐటీయూసీ మండల మహాసభలకు ఎస్.మునెప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.లెనిన్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు బి.కష్ణ, శేషు కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు జిల్లా ప్రజా నాట్య మండలి సభ్యులతో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం వేదికపై మునెప్ప మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉచిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలను గాలి కొదిలేశారని మండిపడ్డారు. కార్మికుల సంక్షేమ, అభివృద్ధి ధ్యేయంగా ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఓబులేసు, సీపీఐ మండల కార్యదర్శి బీడీల శీను, సీపీఐ మండల కార్యదర్శి రాజు, ఆటో యూనియన్ నాయకులు బాలు, భవన కార్మిక నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణల నుండి హంద్రీ నదిని కాపాడాలి

విశాలాంధ్ర - కల్లూరు: ఆక్రమణల నుండి హంద్రీ నదిని కాపాడి, దానికి పూర్వ వైభవం తీసుకురావాల్సిన అవసరం మనందరిపై ఉందని మానవ శక్తి పరిశోధన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మన్సూర్ రెహమాన్ అన్నారు. శుక్రవారం క్లస్టర్ యూనివర్సిటీలో అంతర్జాతీయ స్వఛరేద దినోత్సవం, హంద్రీ నది దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే స్వఛరేదంగా హంద్రీ నదిని కాపాడతామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్సూర్ రెహమాన్ మాట్లాడుతూ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లోనే ఉందని హంద్రీ నదిని సైనికుల్లాగా కాపాడాలని సూచించారు. సహజ వనరులు అందరివని వాటిని కాపాడి భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. డీన్ డాక్టర్ అక్తర్ భాను మాట్లాడుతూ హంద్రీ నదిని పూర్వం హైంద్రావతి నది అని పిలిచేవారని చరిత్ర పుస్తకాల్లో ఉందన్నారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో ఈ నది ఒడ్డున సమరయోధులు భవిష్యత్ కార్యచరణ గురించి చర్చించుకున్నారని తెలియజేశారు. డీన్ డాక్టర్ మహమ్మద్ వాహిజ్ మాట్లాడుతూ నదిలోకి ప్రవేశించే మురుగు నీటిని రాకుండా చేస్తే కొంతవరకు నది శుభ్రంగా గా ఉంటుందన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ వై.రాజశేఖర్ మాట్లాడుతూ హంద్రీ నదికి ఇంత చరిత్ర ఉండడం కర్నూలు జిల్లాకే గర్వకారణమఅన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాలవాయి శ్రీనివాసులు, డాక్టర్ నాగన్న విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపడతాం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: మున్సిపల్‌లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన 13 మంది పారిశుద్ధ కార్మికుల కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించక పోతే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కె.అజయ్ బాబు తెలిపారు. ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూల ఆధ్వర్యంలో చేపట్టిన 19వ రోజు రిలే నిరాహార దీక్షలలో ఆయన పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇతర మున్సిపాలిటీలో ఇవ్వడం జరిగిందని, కానీ ఐదేళ్ల నుండి ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఎందుకు అవుట్సోర్సింగ్ ఉద్యోగం కల్పించలేదని సందర్భంగా మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా కుటుంబ సభ్యులను ఆదుకునే వారిని వీధుల్లోకి తీసుకోలేకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపడతామని అవసరమైతే చలో ఎమ్మినూరు మున్సిపాలిటీ ముట్టడికి పిలిపిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, సీపీఐ (ఎమ్మెల్) జిల్లా నాయకులు రాజు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఎల్లప్ప,శివక ృష?,ప్రతాప్, రాజు, యోహెనా, భీమన్న గౌడ్, లక్ష్మన్న, రాము, వీరేష్, అబ్రహం, రామక ృష? తదితరులు పాల్గొన్నారు.

పోలకల్ సొసైటీ అధ్యక్షునిగా ధనవంతుడుకే పగ్గాలు

విశాలాంధ్ర - సి.బెళగల్ : పోలకల్ ఉమ్మడి సహకార సంఘం అధ్యక్షులుగా పి.ధనవంతుడుకే పగ్గాలు దక్కాయి. శుక్రవారం ఎలక్షన్ ఆఫీసర్ నాగ రమణయ్య సీఈఓ లక్ష్మణ్‌ల సమక్షంలో నామినేషన్ దారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆరుగురు డైరెక్టర్లు పి.ధనవంతుడును ప్రతిపాదించినట్లు వారు తెలిపారు. రైతుల, ప్రతిపాదిత అభ్యర్థుల మెజారిటీ వర్గం అధ్యక్షులుగా పి.ధనవంతుడికే పగ్గాలు దక్కడం హర్షించదగ్గ విషయమని విష్ణువర్గం నాయకులు అమర్, ఏసన్నలు, రైతులు, పలువురు అన్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందించదగ్గవని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక మౌర్య ఇన్ కాంప్లెక్స్ నందు ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఆవరణంలో బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపును ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు స్థాపించిన అనతి కాలంలోనే బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ప్రజల మన్ననలు పొందిందన్నారు. తక్కువ వడ్డీ రేటుతో సులభంగా రుణాలు మంజూరు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందన్నారు. సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న 1200 బ్యాంకు బ్రాంచీలలో ఇటువంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇది అందరికీ సాధ్యమయ్యేది కాకపోయినప్పటికి దాన్ని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ యాజమాన్యం, సిబ్బంది సుసాధ్యం చేసి చూపించారన్నారు. ఇప్పటికే 50 లక్షల పైగా ఖాతాదారులు ఉన్నటువంటి హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మరింత అభివృద్ధి చెదడంతోపాటు ప్రజల కొరకు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నానని టీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ సిబ్బంది నున్న కుమార్, సతీష్, మహమ్మద్ గౌస్, విజయమోహన్ రెడ్డి, శశాంక్, రవికుమార్ పాల్గొన్నారు.

వలసల నివారణకు కృషి చేద్దాం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : వలసల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేద్దామని రాష్ట్ర టీడీపీ రైతు విభాగం అధికార ప్రతినిధి నరవరమాకాంత రెడ్డి, టీడీపీ టౌన్ అధ్యక్షుడు మల్లికార్జున, మండల ఉపాధ్యక్షులు నల్లమల విజయ్ కుమార్, తహసీల్దార్ గీతా ప్రియదర్శిని, ఎంఆర్ఐ జెర్మియా పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూరి భా గాంధీ బాలికల విద్యాలయాల్లో తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం అట్టహాసంగా జరిగింది. తల్లిదండ్రులను, దాతలను, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి విద్యార్థుల ప్రగతిని సమగ్ర ప్రగతి నివేదికల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. నూతనంగా ప్రవేశపెట్టిన అసెస్మెంట్ పుస్తకాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. తరువాత జరిగిన ప్రధాన సమావేశంలో ఆహ్వానితులను వేదిక పైకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత సాంస్క ృతిక కార్యక్రమాలు, వలసలు నివారణ అనే అంశంపై నాటిక, విద్యార్థులచే పద్య పఠనం నిర్వహించడం జరిగింది. తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు లైబ్రరీ, ల్యాబ్ ను సందర్శించారు. తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, ఆయా పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్లతో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మా రోడ్లను పట్టించుకోరా..

విశాలాంధ్ర - హొళగుంద: మండల పరిధిలోని వందవాగిలి నుండి గజ్జహళ్ళి గ్రామాలకు వెళ్ళు ప్రధాన రహదారి పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడడంతో విద్యార్థులు పాఠశాలకు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. ప్రతిరోజు రోడ్డు పై ప్రయాణిస్తూ ఉండడంతో తమ రోడ్లను బాగు చేయరా అని సంబంధిత అధికారు లపై ప్రజలు మండిపడ్డారు. హెబ్బటం పిరమిడ్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం పాఠశాలకు వెళుతున్న సమయంలో ఇంట్లో ఉన్న గడ్డపార, తదితర వస్తువులను తమ వెంట తెచ్చుకొని గుంతలు ఏర్పడిన రోడ్కి హెబ్బటం పిరమిడ్ పాఠశాల విద్యార్థులు గుంతలు పూడిచే కార్యక్రమాన్ని చేశారు. గత కొన్నేళ్లుగా మండల రోడ్‌కు ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టే అధికారులు కరువయ్యారని మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి రోడ్లను బాగు చేయాల్సిన అవసరం ఉందని విద్యార్థులు అధికారులను వేడుకుంటున్నారు. విద్యార్థులు చేయి చేయి కలిపి రోడ్డు మరమ్మత్తు చేశారు.

ఎస్ఎఫ్ఐ 50వ స్వర్ణోత్సవ మహాసభలు జోష్‌తో విద్యా రక్షణకు సమరశంఖం

- విద్య వ్యాపారీకరణపై ఎంఏ గఫూర్ మండిపాటు
- ప్రభుత్వాల విధానాలే విద్యార్థులపై భారంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్
- ప్రజా విద్యను కాపాడే 50 ఏళ్ల పోరాటం
- కొత్త తీర్మానాలతో ఎస్ఎఫ్ఐ ముందడుగు

విశాలాంధ్ర -ఆలూరు : స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్థాపించి ఐదు దశాబ్దాల పోరాట చరిత్రని రాసిన సందర్భంగా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ 50వ స్వర్ణోత్సవం జిల్లా మహాసభలు రెండో రోజు శుక్రవారం ఆలూరులోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్‌లో అదుతేమైన ఉత్సాహం, ఆత్మ విశ్వాసంతో కొనసాగాయి. వందలాది మంది ప్రతినిధులు, విద్యార్థులు హాజరయ్యడంతో సభ ప్రాంగణం ఎర్ర జెండాలతో, నినాదాలతో కిక్కిరిసింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సాయి ఉదయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు ఎంఏ గఫూర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ ప్రత్యేక ప్రసంగాలు చేశారు.

విద్యను వ్యాపారం చేసిన ప్రభుత్వాలు తప్పించుకోలేవు - ఎంఏ గఫూర్ తీవ్ర విమర్శలు: సభలో ఉద్దేశించి మాట్లాడిన ఎంఏ గఫూర్ ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలోనే కాదు, రాష్ట్రంలో విద్యను పూర్తిగా లాభాలపాలైన వ్యాపారంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల అజెండాను ముందుకు నడిపిస్తూ, విద్యను సామాన్యులకు అందని కొండంత ఎత్తులోకి తీసుకెళ్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల బలహీనతలను చూపిస్తూ ప్రైవేట్ స్కూళ్లను ప్రోత్సహించడం లక్ష్యపూర్వకం. ఇది విద్యార్థుల భవిష్యత్తుతో పన్నాగం అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే విద్యారంగానికి సంబంధించిన అనేక జీవోలు, ఫీజు పెంపులు, అనుమతుల వ్యవస్థలోని దారుణాలను ఉదాహరిస్తూ ప్రభుత్వాలు విద్యను హక్కుగా కాక అమ్మకంగా చూస్తున్నాయని అన్నారు.

సాధారణ విద్యార్థిని కష్టాల్లోకి నెట్టేసే విధానాలు - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ ఫైర్ : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ ప్రభుత్వాలు తీసుకువస్తున్న కొత్త విద్యా విధానాలు, నిరంతరం తగ్గుతున్న విద్య బడ్జెట్, ఉపాధ్యాయుల కొరత, ఫీజుల విపరీత పెంపు వంటి అంశాలను కఠినంగా ఎత్తిచూపారు. సాధారణ విద్యార్థులే కాదు, మధ్యతరగతి కుటుంబాలే ఈ విద్యా వ్యయాలను భరించలేక తల్లడిల్లు తున్నార న్నారు. ప్రతి ఏడాది లక్షలాది మంది ప్రభుత్వ విద్యను ఆశ్రయించి చదవాలని చూస్తే, ప్రభుత్వాలు మాత్రం అదే విద్యను అడుగడుగునా బలహీన పరుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎస్ఎఫ్ఐ పోరాటం మరింత శక్తివంతంగా ఉండాల్సిన అవసరం ఉంది అని ఆయన పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు వీరేష్ మాట్లాడుతూ, 50 ఏళ్ల పోరాటాన్ని గర్వంగా గుర్తుచేసుకుంటూ, ఇంకా 50 ఏళ్లు కాదు, శతాబ్దం పాటు ఎస్ఎఫ్ఐ విద్యార్థుల హక్కుల కోసం ఆగకుండా ముందుకు సాగుతుంది అని హామీ ఇచ్చారు. తీర్మానాల ఆమోదంతో మహాసభలకు విశేష ప్రాధాన్యం సభలో వివిధ విద్యా సమస్యలపై, ఫీజు నియంత్రణపై, ప్రభుత్వ పాఠశాలల పునరుద్ధరణపై, విద్యాసంస్థల పారదర్శకతపై పలు కీలక తీర్మానాలు ఆమోదం పొందాయి. ఆ తీర్మానాలు జిల్లాలోని భవిష్యత్ ఉద్యమాలకు మార్గరూపంగా నిలవనున్నాయి. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, జిల్లా నాయకులు ఆనంద్ బాబు, గోవర్ధన్, మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఉమేష్, మాజీ నాయకులు మల్లేష్, వీరేష్, ఎస్కే గిరి, సిపిఎం నేతలు నారాయణస్వామి, హనుమంతు, గోపాల్, పరమేష్ సహా వందలాది మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె: కొండపేట మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేశాక అడుగుపెడతానని మాట ఇచ్చాను నేడు నిలబెట్టుకున్నానని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు కొండపేట మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోని భవనాలను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణాలను చేపట్టి అసంపూర్తిగా వదిలేయడంతో విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడడం తను చాలా బాధ కలిగించిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు రూ.6 లక్షలతో భవనాలు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు. గత వేసిపి ప్రభుత్వంలో విద్యాశాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల తల్లులకు అమ్మకు వందనం ఎంతమంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అందిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం, మెరుగైన వసతులు కల్పించినట్లు తెలిపారు. పంచాయతీ ఈడి నాగ శ్రీనివాసులు, ఎంఈఓ స్వరూప, నంద్యాల జిల్లా టిడిపి వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, బిజెపి నాయకులు బచ్చు శరత్ కుమార్, మంత్రి పీఏ రామలింగారెడ్డి , కళ్యాణి, విషువర్ధన్ రెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు ప్రతాప్, నాగరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణ త్యాగానికైనా సిద్ధం



విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఆదోని జిల్లా సాధించేందుకు ప్రాణ త్యాగానికైనా సిద్ధమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి తెలిపారు. ఆదోని జిల్లా కావాలని పట్టణ నడిబొడ్డున 20 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి దీక్షాలో కూర్చున్న ఆటో యూనియన్ కార్మికులకు పూలమాలలు వేసి ఆదోని జేఏసీ కమిటీకి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అనంతరం ఆయన మీడియతో మాట్లాడుతూ ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా చేసుకోవడం ఎంతో ముఖ్యమని జిల్లా ఏర్పాటుకు ప్రతి నియోజకవర్గంలోని అన్ని గ్రామల నుండి ప్రజా ఉద్యమం మొదలు కావాలన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి ఉద్యమబాట చేపడితే ఆదోని జిల్లా తప్పకుండా వస్తుందని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు జిల్లా కోసం స్పందించి పోరాడాలన్నారు. ఏది ఏమైనా 13 జిల్లాలు ఉన్న మన రాష్ట్రాన్ని 26 జిల్లాలుగా చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని గుర్తు చేశారు. ఆదోని జిల్లా అయితే 30 కిలోమీటర్లలోపే ఐదు నియోజకవర్గాల ప్రజలు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పరిపాలన సౌలభ్యం సులభతరం అవుతుందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మనకు దగ్గరలోనే ఉంటాయన్నారు. ప్రజల అవసరాలు త్వరగా తీరుతాయని, పరిశ్రమలు, వ్యాపార, విద్య, వైద్యం, ప్రతి పేదవారికి అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు వెంకటరెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఆస్పరి జడ్పిటిసి దొరబాబు, ఎంపీపీ భర్త రామాంజనేయులు, వైస్ ఎంపీపీ రాజన్న గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, విరుపాక్షి రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, శివ రెడ్డి, కౌలుట్లయ్య, వెంకటరామిరెడ్డి, తెర్నేకల్ సర్పంచ్ అరుణ్ కుమార్, హెూళగుంద మండల కన్వీనర్ షఫీ, హాలహర్వి కన్వీనర్ రామిరెడ్డి, యం.పి.టి.సిలు మల్లికార్జున, శ్రీనివాసులు, కేంటప్ప, నాయకులు అశోక్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ములుగుందం ప్రభాకర్ రెడ్డి, ప్రహల్లాద్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి,రాఘవేంద్ర రెడ్డి, వివిధ మండలాల నుండి నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

పోలీస్ సంక్షేమ దివస్ ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమానికి, వృత్తి పరమైన సమస్యల పరిష్కారం కొరకు పోలీస్ సంక్షేమ దివస్ (గ్రీవెన్స్ డే)ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన పోలీసు సిబ్బంది నుండి ఎస్పీ స్వయంగా వినతులను స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా విచారించి వాటిపై తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని సిబ్బందికి భరోసా కల్పించారు. ఈ సందరేగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ వెలార్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకొని పరిష్కరిస్తున్నా మన్నారు. పోలీసు విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని తిమ్మనాయునిపేట గ్రామం నిబంధన ప్రార్థన మందిరం నందు సెమీ క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. పాస్టర్స్ తిమోతి, కీర్తనమ్మ ఆధ్వర్యంలో మందిరంనందు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సమస్త లోకానికి ఏసుప్రభువు నిజమైన దేవుడని, ఆయన మహిమలు అదుతేం అని తెలిపారు. ఏసుప్రభువును ఆరాధిస్తే పాపాల నుండి విముక్తి కలిగి సమస్తము మంచి జరుగుతుందని తెలిపారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల నుండి క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో పాస్టర్లు విజయ్, ఇమ్మానియేల్ పాస్టర్ రెవరెంట్ మత్తయి బాబు, నిరంజన్ బాబు ఫిలిప్, ఓబులేష్, చిన్నన్న, టూటయ్య తదితరులు పాల్గొన్నారు.

శతజయంతి ముగింపు సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ముగింపు సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రాజా సాహెబ్, మండల కార్యదర్శి యు.కారుమంచి పిలుపునిచ్చారు. శుక్రవారం దిద్దిచేను శాఖ సమావేశం శాఖా కార్యదర్శి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రోద్యమ పోరాటంలో సిపిఐ పాత్ర గణనీయమన్నారు. దున్నేవాడిదే భూమి అన్న నినాదంతో భూ పోరాటాలు చేపట్టి లక్షలాది ఎకరాలు పేద ప్రజలకు పంచిన ఘనత సిపిఐకే దక్కిందన్నారు. పార్టీ ఆవిరావం నుండి నేటి వరకు పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక రాజీలేని పోరాటాలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జనవరి 18న జరిగే సీపీఐ శత వార్షికోత్సవాల ముగింపు సభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు తిమ్మయ్య, మండల సహాయ కార్యదర్శి జోహారాపురం కాశీ, పట్టణ సహాయ కార్యదర్శి ఎంకే. సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఆర్ నిర్మాణ ప్రాంతం పరిశీలన

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : కర్నూలు నగర శివార్లలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదిత మార్గాలను నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ శుక్రవారం పరిశీలించారు. నగర ప్రగతి, అభివృద్ధికి ఓఆర్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందని కమిషనర్ పేర్కొన్నారు. ప్రతిపాదనల ప్రకారం లక్ష్మీపురం బస్టాప్ నుండి కోడుమూరు రోడ్డు పెద్దపాడు సమీపం వరకు 200 అడుగుల వెడల్పుతో 7.2 కిలోమీటర్ల మేర, పెద్దపాడు సమీపంలోని కోడుమూరు రోడ్డు నుండి హైదరాబాద్ రహదారి ఎన్‌హెచ్-44 వద్ద మునగాలపాడు రోడ్డు వరకు 9.9 కిలోమీటర్ల మేరా ఓఆర్ఆర్ అనుసంధానం చేయనున్నట్లు వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ సూరత్ హైవే మీదుగా వాహనాలు ప్రవహించకుండా కోడుమూరు రోడ్డు మార్గాన్ని ఉపయోగించేలా ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. నగర భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ మార్గం అత్యంత అనువుగా ఉంటుందని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ సీపీ బి.వెంకటరమణ, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, డిఈఈ గిరిరాజ్, ఏఈ జనార్ధన్, బి.ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టోర్నమెంటు పోటీలు నిర్వహిస్తాం

విశాలాంధ్ర - కల్లూరు : స్థానిక క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం. ఇందిరాశాంతి తెలిపారు. ఈ టోర్నమెంట్‌ను క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.వెంకట బసవరావు ప్రారంభోత్సవం చేయనున్నారని అన్నారు. ఈ టోర్నమెంట్లో 6వ తేదీన క్రికెట్ (పురుషులు), 8వ తేదీన ఫుట్ బాల్ (మహిళలు, పురుషులు) నిర్వహిస్తున్నామని కళాశాల వ్యాయమ విభాగాధిపతి వై.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ క్రీడల్లో ఎంపిక అయిన క్రీడాకారులు అంతర్ విశ్వ విద్యాలయ పోటీలలో పాల్గొంటారనివారు తెలిపారు. క్లస్టర్ విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డా.జి.శ్రీనివాస్ మాట్లాడుతూ క్లస్టర్ విశ్వ విద్యాలయ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.

పంటలకు గిట్టు బాటు ధరలు కల్పించాలి

విశాలాంధ్ర - మంత్రాలయం: చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు శాపంగా మారిందని రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తూ పేరుకు మాత్రం రైతన్న మీకోసం అంటూ రైతులను మభ్యపెట్టి కార్య క్రమాలు నిర్వహిస్తుందని దానివల్ల ప్రభుత్వ ఆదాయం దుర్వినియోగం అవుతుందని రైతులకు మంచి జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయం నందు రైతు సంఘం మండల అధ్యక్షులు తాయన్న అధ్యక్షతన పార్టీ ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, సీపీఐ మండల కార్యదర్శి గోపాల్ పాల్గొని మాట్లాడుతూ నిబంధనల కారణంగా రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సిన వస్తుందని తక్షణమే ఈ నిబంధనలను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కిసాన్ యాప్ సీఎం యాపుల నమోదుకు రైతులు గందరగోళానికి గురవుతున్నారని, ఈ క్రాప్ నమోదు దృష్టిలో పెట్టుకొని పత్తి కొనుగోలు జరపాలని, ఈ యాప్‌ల పేరుతో ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పరశురాముడు, సిద్దయ్య, నరసింహులు, వీరేష్, చార్లెస్, భీమయ్య, ఆల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి అమ్మవారి పల్లకి సేవ

విశాలాంధ్ర - బనగానపల్లె : చౌడేశ్వరి అమ్మవారి పల్లకి సేవ నిర్వహించారు. మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పల్లకి సేవలో ఆలయ సిబ్బంది, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని, అందుకను గుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి అధికా రులను ఆదేశించారు. శుక్రవారం ఇరిగేషన్, హంద్రీనీవా ఎస్ఈలు, మున్సిపల్ కమి షనర్లు, డీపీవో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో తాగునీటి అంశంపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏమైనా మరమ్మతులు ఉంటే, ఇప్పుడే పూర్తి చేస్తే వేసవిలో నీటి సమస్య ఉండదని, ఆ మేరకు అధికారులందరూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేతి పంపులు, పైప్ లైన్‌ల మరమ్మతులు, బోర్ల డీపెనింగ్, పవర్ సప్లయ్ తదితర నీటి పథకాల మరమ్మత్తులు ఏమైనా ఉంటే ఈ నెల 20 తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ఈని ఆదేశించారు. గ్రామ పంచాయతీలో నీటి పథకాలకు సంబంధించి చిన్న చిన్న మరమ్మతులు ఉంటే పంచాయతీ నిధుల నుండి చేయించాలని డీపీవోను ఆదేశించారు. ఎక్కువ నిధులు అవసరమైన వాటికి, ఎస్టిమేట్స్‌తో తనకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. కర్నూలు కార్పొరేషన్, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపాలిటీల్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో నీరు నింపడం, పైప్లైన్ లీకేజీలు, బోర్లు, ఇతర మరమ్మతుల పనులను చేయించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గ్రామాల్లో రక్షిత మంచి నీటి పథకాలు, ఇతర నీటి సరఫరాకు సంబంధించిన మరమ్మతు లను డిపివోతో సమన్వయం చేసుకుని, ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందుగానే జాగ్రత్త పడాలని గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈని ఆదేశించారు. గ్రామాల్లో నీటి పథకాల నిర్వహణను సక్రమంగా చేయాలని, ఒక ప్రాంతానికి ఎక్కువ, ఒక ప్రాంతానికి తక్కువ నీరు ఇవ్వకుండా, ఎంత నీరు అవసరమో, అంతే వదిలేలా క్రింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీచేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. సుంకేసుల రిజర్వాయర్ మరమ్మత్తులు, దూదే కొండ వద్ద హంద్రీ నీవా ప్రధాన కాలువ గట్టు మట్టి కోత గురించి కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ఈ, హంద్రీనీవా ఎస్ఈలతో ఆరా తీశారు. మరమ్మతుల పనులు త్వరితగతిన పూర్తి కావాలని, ఎక్కడైనా కొంత మొత్తంతో పూర్తి చేయగలమని అనుకుంటే, తగిన ప్రతిపాదనలు తనకు పంపాలని కలెక్టర్ ఎస్ఈలకు సూచించారు. సమస్య ఏర్పడినపుడు ఇలా చేసి ఉంటే బాగుండు అనే పరిస్థితి రాకూడదని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. టెలి కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, హంద్రీనీవా ఎస్ఈ పాండురంగయ్య, డీపీఓ భాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

యువతను కాపాడుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - మంత్రాలయం: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని ఉత్తమ కుమార ఉపన్యాసాలు ఇచ్చి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం, ప్రత్యేక దళాలను ఏర్పాటు చేస్తున్నాం, గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత మాది అంటూ ప్రగల్భాలు పలికిన ప్రభుత్వ పెద్దలు నేడు రాష్ట్రంలో వరుస ఘటనలు జరుగుతున్న ఏమైపోయారని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిలు ఎం.రాజు, టి.థామస్ ప్రభుత్వంను ప్రశ్నించారు. మంత్రాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిరోజు గంజాయి రవాణా జరుగుతుందని, ప్రతిరోజు ఎక్కడో ఒకచోట గంజాయిని పట్టుకున్నాం అనే వార్తలు రోజు చూస్తూనే ఉన్నామని, ఎప్పుడూ లేనివిధంగా విశ్వవిద్యాలయాలు మొదలుకొని పాఠశాలల వరకు, మారుమూల గ్రామాలు మొదలుకొని రాష్ట్ర రాజధాని ప్రాంతాలైన విజయవాడ గుంటూరులలో సైతం గంజాయి బహిరంగంగా విచ్చలవిడిగా దొరుకుతుంటే పాలకులు ఏం చేస్తున్నారని వారు నిలదీశారు. ఈ

కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాజు, చిన్న, ఏఐఎస్ఎఫ్ నాయకులు విజయ్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే సమావేశం

విశాలాంధ్ర - శిరివెళ్ల : తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల ఉజ్వల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశం నిర్వహించినట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చెరువు నీటి సంఘం అధ్యక్షులు చెన్నారెడ్డి గారి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గంగవరం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్, ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా చెన్నారెడ్డి గారి జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. గంగవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగుతున్నదని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని అన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు స్వేచనూ ఇస్తే ప్రతిభాపాటవాలను వెలికి తీసి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని జనార్దన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

గురువులను గౌరవించడం విద్యార్థుల బాధ్యత



విశాలాంధ్ర - కోడుమూరు: తల్లి, తండ్రి తర్వాత స్థానంలో జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషించి, పాఠాలు చెప్పే గురువులను ప్రతి ఒక్క విద్యార్థి గౌరవించాలని,అది మీ అందరి బాధ్యతగా భావించాలని ఎంపీడీవో ఎసి రాముడు అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్,టిచర్స్,విద్యార్థులు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. పేరెంట్స్ మీటింగ్ సందరేగా పాఠశాల ప్రాంగణాలను అలంకరించారు.

చదువుకుంటే గోవు, లేకపోతే గొడ్డు - విద్యార్థి తండ్రి సుధాకర్ : అదే సమయంలో విద్యార్థులలో చదువుపై స్ఫూర్తి నింపే ఉద్దేశంతో విద్యార్థి సుమంత్ తండ్రి సుధాకర్ తన గ్రామీణ శైలిలో మాట్లాడుతూ నేను రెండో తరగతి దాటలేదు. కానీ మీకు మాత్రం చెప్పేది ఒక్కటే.చదువుకుంటే గోవులా గౌరవం, చదువుకోకపోతే గొడ్డులా కష్టం అని గ్రామీణ భాషలో మోటు సామెతగా చెప్పిన మాటలు అక్కడున్న వారిని బాగా ఆకట్టుకున్నాయి. గురువులను గౌరవించడం ప్రతి విద్యార్థి ప్రాథమిక బాధ్యతగా గుర్తుచేశారు. గురువులు చూపిన మార్గమే విద్యార్థి భవిష్యత్తును నిర్మిస్తుందని, వారి సలహాలు పాటిస్తే జీవితంలో ఎక్కడికైనా ఎదగవచ్చని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు రాజరాజేశ్వరి, అనితకుమారి, ఎల్లయ్య, కృష్ణమూర్తి, సోమశేఖర్, గౌరమ్మ, వీరుపాక్షమ్మ, ఆదాం షఫీవుల్లా, ఉస్మాన్ సాహెబ్, ఎల్లారెడ్డి, రత్నానాయక్, శ్రీనివాసరెడ్డి, ప్రసన్నజ్యోతి, అరుణ, షాహిదా, లక్ష్మీదేవి, జరీనాబేగం, తిరుమలరెడ్డి, సురేంద్రనాయుడు, కిషోర్, నవినే పాటి, సలోమి, సౌందర్యశిల్ప, వీరప్రసాద్, విజయలక్ష్మి, బషీర్ ఖాన్, మోహినిలత, సిబ్బంది కృష్ణ మోహన్, పుల్లయ్య పాల్గొన్నారు.

తుంగభద్ర డ్యాం గేట్ల కోసం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - హెూళగుంద: తుంగభద్ర డ్యాం గేట్ల ఏర్పాట్ల కోసం శుక్రవారం తుంగభద్ర బోర్డు ఈఈ నారాయణ నాయక్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. తుంగభద్ర గేట్లు దెబ్బ తినడంతో వాటి మరమ్మత్తు నూతన గేట్లు ఏర్పాటు కోసం జనవరి 10 వరకు మాత్రమే సాగునీటికి, తాగునీటికి నీటిని అధికారులులు విడుదల చేస్తారు. గతేదాది 19వ గేట్ వరద నీటికి కొట్టుకుపోయింది అయితే నీటి నిపుణుడు కన్నయ్య నాయుడు ఎంతో ధైర్య సాహసంతో 19 గేట్‌కి స్టాఫ్ లాక్ బిగించి డ్యామ్‌లో నీటిని నిల్వ ఉంచారు.నూతన గేట్ల ఏర్పాటు కోసం అధికారులు అన్ని చర్యలు తీసుకుంటు న్నారు. గేట్ల ఏర్పాట్లను ఎలాంటి ఆవాంతరాలు ఏర్పడకుండా నిర్విఘ్నంగా గేట్ల ఏర్పాటు విజయవంతం కావా లంటూ ప్రత్యేక పూజలు, హెూమాలను అధికారులు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో తుంగభద్ర బోర్డు అధికారులు, హెూస్పేట్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, తుంగభద్ర రైతు సంఘం గౌరవ అధ్యక్షులు టి.రామీరెడ్డి, కేజే వేణుగోపాల్ రెడ్డి, కృష్ణయ్య పాల్గొన్నారు. డ్యామ్‌లో నీరు ఉన్నందున గేట్లు అమర్చడానికి వీలు కావడం లేదని, గేటు కన్నా 9 అడుగుల మేరా నీరు తగ్గితే గేట్లు అమర్చడానికి వీలు ఉంటుందని రైతు సంఘం నాయకులు రామిరెడ్డి తెలిపారు.

కుందూనది పాత బ్రిడ్జిపై మరమ్మత్తుల పేరుతో లక్షల ప్రజాధనం వృథా

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కుందూ నది మీద కూలడానికి సిద్ధంగా ఉన్న పాతబ్రిడ్జికి మర మ్మత్తులు చేయడం కోసం లక్షల రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు చేయడం ఎంతవరకు సబబని ఎస్డిపిఐ నాయకులు ప్రశ్నిం చారు. నూతన బ్రిడ్జి పనులు ఇప్పటికే 95 పూర్తయ్యి ఉండగా, మిగిలిన 5పనులను ఎందుకు ప్రారంభించడం లేదో మంత్రి ఫరూక్ ప్రజలకు చెప్పాల్సిన అవసర ముందన్నారు. నంద్యాల ఎస్డిపిఐ జిల్లా ఆఫీసులో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ కూలిపోయే స్థితిలో ఉన్న పాత బ్రిడ్జిని కేవలం కాస్మొటికల్ మరమ్మత్తులతో నిలబెట్టాలని ప్రయత్నించడం ప్రజా ధన వృథా అని, పాత బ్రిడ్జి పనులకు ఖర్చు చేసిన మొత్తం నిధులతోనే కొత్త బ్రిడ్జి మిగిలిన పనులను పూర్తిచేయవచ్చని పేర్కొన్నారు. అసెంబ్లీ అధ్యక్షులు హనీఫ్ మాట్లాడుతూ శిధిలస్థితిలో ఉన్న బ్రిడ్జిపై మరమ్మత్తులు చేయడం అనర్థమని, కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే నూతన బ్రిడ్జి పనులు పునః ప్రారంభించాలని, లేని పక్షంలో ఎందుకు పని చేయడంలో విఫలమయ్యారో ప్రజల ముందుకు వచ్చి జవాబివ్వాలన్నారు. నాయకులు కరీముల్లా, సుల్తాన్, మజీద్ ఖాన్, ఫాజీల్ దేశాయ్, అత్తర్ హుస్సేన్, జమీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ప్రతి ఒక్కరూ ఆధార్ అప్డేషన్ తప్పక చేయించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కానారేన్స్ హాల్ నందు జిల్లాస్థాయి ఆధార్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ ఆధార్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తి తప్పనిసరిగా తమ ఆధార్ అప్డేషన్ చేయించుకోవాలన్నారు. ఆధార్ అప్డేషన్ కార్యక్రమాలు ఆధార్ నమోదు కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని, 5 నుంచి 15 ఏళ్ళు దాటిన పిల్లలు తమ బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరిగ చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవడం, విద్యా సంస్థల్లో ప్రవేశం, బ్యాంకుల్లో ఖాతాలు తదితర అవసరాలకు ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయండి

విశాలాంధ్ర - చాగలమర్రి : ఎన్‌టిఆర్ లే అవుట్లలో అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ డీఈ విజయ్‌బాబు కోరారు. శుక్రవారం పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీలోని ఎన్‌టిఆర్ లే అవుట్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ లే అవుట్లలో వివిధ దశలలో ఉన్న గృహ నిర్మాణాలను మార్చి 2026 నాటికి పూర్తి చేయాలన్నారు. గృహాలు పూర్తి చేసిన వారికి బిల్లుల చెల్లింపులో ఎటువంటి జాప్యం జరగదన్నారు.త్వరగా పూర్తి చేసిన ఎస్సీ,బీసీ లబ్ధిదారులకు రూ 50 వేలు,ఎస్టీలకు రూ 75 వేలు,చెంచులకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఏఈ నవీన్,వర్క్ ఇన్స్పెక్టర్లు సుబ్బరామయ్య, ఓబులేసు, ఇంజనీరింగ్ సహాయకులు పెద్దయ్య, నాగరాజు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఈనెల 13వ తేదీ శనివారం రోజున నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంద్యాల మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి, ఆళ్లగడ్డ ఐదవ అదనపు ఇన్చార్జి జిల్లా న్యాయమూర్తి డి.అమ్మన్న రాజా పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి శైలజ, జూనియర్ సివిల్ జడ్జి భాస్కర్‌తో కలిసి బ్యాంకు మేనేజర్లు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరేగా జిల్లా జడ్జి మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో చాలా కాలంగా పరిష్కారం కాని కేసులను సులభంగా పరిష్కరించుకోవచ్చునన్నారు. రాజీ మార్గంలో కేసులను సులభంగా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఏజీపీ గుర్రెడ్డితో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, ఆంధ్ర బ్యాంకు మేనేజర్‌తో పాటు కెనరా బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

ఎస్.శ్రీనివాసులు మృతి బాధాకరం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు ఎంఎన్‌వోగా విధులు నిర్వహిస్తున్న ఎస్.శ్రీనివాసులు మృతి బాధాకరమని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలు నాయక్, రాష్ట్ర కార్యదర్శి అబ్రహాంలు అన్నారు. ఎస్.శ్రీనివాసులు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మధ్యరాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వారు వైద్యశాలకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి, ఆయన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం రూ.25 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కర్నూలు సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబ సభ్యులకు ఓదార్పు నివ్వాలని కోరారు. కార్యక్రమంలో సురేష్, ఉరుకుం దయ్య, నరసింహులు, బాలన్న, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతమే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర-గూడూరు: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని టీడీపీ మండల కన్వీనర్ జె.సురేష్ అన్నారు. మండలంలోని చనుగొండ్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి ముఖచితులుగా ఎంపీపీ కె.సునీత,సర్పంచ్ గొల్ల వెంకటేశ్వరమ్మ హాజరయ్యారు. ఈ సందరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులకు ఎదగాలని కోరారు. జె.సురేష్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్ డే కార్యక్రమంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సంబంధాలను మరింత బల పరచుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ వెంకటరమణ, టీడీపీ నేతలు గిడ్డయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు

విశాలాంధ్ర - సి.బెళగల్: విద్యార్థులు కష్టమైనా ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని, సెల్ ఫోన్లకు ఎంత దూరంగా ఉంటే అంత మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా అదనపు సూపరింటెంట్ వై.హుస్సేన్ పీరా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ చింతలయ్య అధ్యక్షతన జరిగిన పేరెంట్స్ మీటింగ్‌కు జిల్లా అదనపు సూపరింటెంట్ వై హుస్సేన్ పీరా మరియు దిశ రాష్ట్ర కమిటీ మెంబెర్ పి.పవన్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్ వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యం గురించి, తల్లిదండ్రుల ఆశయాల నుద్దేశించి మాట్లాడారు. ఈ పాఠశాల ప్రిన్సిపాల్ చింతలయ్య తోటి మిత్రుడని ఏ ఎస్పీ తెలిపి విద్యార్థులు సెల్ ఫోన్‌కు ఎంత దూరంగా ఉంటే అంత భవిష్యత్తు ప్రణాళికలకు దగ్గర అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖరరెడ్డి, ఉపాధ్యాయులు లైబ్రేరియన్ వెంకటేశ్వర్లు, వార్డెన్ దాసు, చైర్మన్ రాంమోహన్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రుల పాల్గొన్నారు.